మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 167
పేజీలు : 3

సోమవారం 12 జనవరి, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ








# సమస్యలు పక్కన పెట్టిన ఎమ్మెల్యేలు



- సొంత వ్యవహారాల మీదే ఫోకస్
- మనోహర్ రెడ్డి మీద తీవ్ర విమర్శలు

**టీ మీడియా, జనవరి11 , రంగారెడ్డి :**

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ఆ ఎమ్మెల్యేలు జనం సమస్యల్ని పక్కన పెట్టి సొంత వ్యవహారాల మీదే ఫోకస్ పెంచుతున్నారా? భూములు, ఇతర అడ్డగోలు దందాలతో అనుచరులు చెలరేగిపోతున్నా.శాసనసభ్యులకు తెలియడం లేదా? లేక తెలిసి కూడా మనోళ్ళే కదా మన పవర్‌ని వాళ్ళు కూడా అనుభవిస్తే, వసూలు చేసుకుంటే తప్పేంటని భావిస్తున్నారా? ఎవరా ఎమ్మెల్యేలు? ఏంటా తేడా వ్యవహారాలు? ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేల వ్యవహారాలపై తీవ్ర స్థాయి ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గడిచిన రెండేళ్ళలో నియోజకవర్గాల అభివృద్ధి కోసం చేసిందేం లేకపోగా వేరే వ్యవహారాలు పెరిగిపోతున్నాయన్న టాక్ బలంగా నడుస్తోంది నియోజకవర్గాల్లో. తాండూర్ నియోజకవర్గాన్నే తీసుకుంటే ఇక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున మనోహర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారు. రెండేళ్ళ నుంచి పవర్‌లో ఉన్నా నియోజకవర్గ అభివృద్ధికి చేసింది అంతంత మాత్రంగానే ఉందన్న విమర్శలు పెరుగుతున్నాయి. ముఖ్యమంత్రి దృష్టిలో పడేందుకు నిత్యం సీఎం ఆఫీస్ చుట్టూ ప్రదక్షిణలు చేయడం తప్పా నియోజకవర్గానికి కావాల్సిన పనులు మంజూరు చేయించుకోవడంలో చొరవ చూపడం లేదంటున్నారు. ఎమ్మెల్యే కుటుంబానికి రియల్ ఎస్టేట్, కన్వెన్షన్లతో పాటు మద్యం వ్యాపారం కూడా ఉంది.సార్‌కి వాటి మీదున్నంత శ్రద్ధ గెలిపించిన ప్రజల సమస్యలు తీర్చడం మీద ఉండటం లేదన్నది లోకల్ టాక్. అధికారాన్ని అడ్డుపెట్టుకుని తన రియల్ వ్యాపారాన్ని పెంచుకునే ప్రయత్నంలో ఉన్నారన్న ఆరోపణలు పెరుగుతున్నాయి. తాండూర్ నియోజకవర్గంలో సహజ నిక్షేపాలతో పాటు.. కాగ్న వాగులో మంచి ఇసుక లభ్యం అవుతుంది. దాంతో ఎమ్మెల్యే పేరు చెప్పుకొని అనుచరులు అక్రమంగా ఇసుక, సుద్ద మైనింగ్ చేస్తున్నారట. విషయం తెలిసి కూడా మనోహర్‌రెడ్డి నియంత్రించకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి నియోజకవర్గంలో.




అలాగే ఎమ్మెల్యే పేరు చెప్పుకొని కొంతమంది మైనింగ్ చెక్‌పోస్ట్‌ల దగ్గర భారీ ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ దందాలతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. ఇక వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యేగా రెండోసారి గెలిచారు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి.గతంలో ఒకసారి ఎమ్మెల్యేగా చేసి మరోసారి ఓడిపోయి ఈసారి సెకండ్ టైం అసెంబ్లీ మెట్లెక్కారాయన. రామ్మోహన్‌రెడ్డికి విద్యా వ్యాపారం ఉండగా..ఆయన పేరు చెప్పి నియోజకవర్గంలో అనుచరులు భారీ ఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నట్టు చెప్పుకుంటున్నారు. గుట్టలను మాయం చేస్తూ అడ్డసుడిగా మట్టి వ్యాపారం చేస్తున్నారట. ఇక ఫిల్టర్ ఇసుక దందా గురించి అయితే చెప్పేపనేలేదు. మూడుపువ్వలు, ఆరుకాయల్లా రాత్రింబవళు కొనసాగుతోందట. ఎమ్మెల్యే పలుకుబడి కారణంగా అధికారులు ఎవరూ ఈ అక్రమ వ్యాపారాలవైపు చూసే సాహసం చేయడం లేదన్నది లోకల్ టాక్. ఎమ్మెల్యే అనుచరులు కొందరైతే. ఏకంగా తసీల్దార్ ఆఫీస్‌నే తమ సెటిల్మెంట్స్‌కు అడ్డాగా మార్చుకున్నారనే నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యాలయాలు కాంగ్రెస్ పార్టీ ఆఫీసులుగా మారాయనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే.తనను విమర్శిస్తే కేసులు పెట్టి జైలుకు పంపడమే లక్ష్యంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని ఆరోపిస్తున్నారు ప్రతిపక్ష నేతలు. ఇక ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మంత్రి పదవి కోసం చకోరపక్షిలా ఎదురు చూస్తున్నారు. జిల్లాలో తానే సీనియర్ అనే కాంగ్రెస్ అధిష్ఠానం తనకు మంత్రి పదవి ఇవ్వకుంటే పార్టీకే నష్టమని హెచ్చరిస్తున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎక్కువ. దాంతో ఇక్కడ కొత్తగా వెలిసే వెంచర్ల నుంచి ఎమ్మెల్యే మనుషులు పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.అది కూడా పర్సంటేజ్‌ల లెక్కన తీసుకుంటారని, ఎమ్మెల్యేకి తెలియకుండానే అనుచరులు ఆ స్థాయి పనులు చేస్తారా అన్న గుసగుసలు సైతం వినిపిస్తున్నాయి. అయితే ఆయన ఇలాంటి పనుల్ని ప్రోత్సహిస్తారా అన్నది ఇంకొంత మంది అనుమానం. కారణం ఏదైనా, ఆ పని ఎవరు చేసినా అంతిమంగా ఆరోపణలు మాత్రం ఎమ్మెల్యేకే తగులుతున్నాయని, ఆయన ఇంకా బద్నాం అవకుండా ఉండాలంటే అనుచరుల్ని కంట్రోల్ చేసుకోవాలన్న సూచనలు సైతం వినిపిస్తున్నాయి ఇబ్రహీంపట్నంలో. ఎమ్మెల్యే పేరుచెప్పి దౌర్జన్యాలు కూడా పెరిగిపోతున్నాయని అంటున్నారు విపక్ష నాయకులు. ఓవరాల్‌గా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ముగ్గురు ఎమ్మెల్యేల వ్యవహారశైలి గురించి రకరకాలుగా మాట్లాడుకుంటున్నారు.



# సంక్రాంతి సందడి

## గోదావరి జిల్లాలో హొటల్స్ హౌస్ ఫుల్

**టీ మీడియా, జనవరి11 , గోదావరి జిల్లా :**

ఏపీలో సంక్రాంతి సందడి స్టార్ట్ అయింది. పట్నం నుంచి ప్రజలు పల్లెబాట పట్టగా.. బస్సులు, రైళ్లు, కార్లు అన్నీ ఫుల్ అయ్యాయి. తమ వాహనాల్లో సొంతూరికి వెళ్తుండటంతో హైవేలపై వెహికిల్స్ రద్దీ దర్శనమిస్తోంది. ఆంధ్రాలో సంక్రాంతి అంటే అందరికీ ముందుగా గుర్తుకు వచ్చేది ఉభయ గోదావరి జిల్లాలు. అతిథులకు ఆతిథ్యం ఇవ్వడంలో వాళ్లకు సాటి ఎవరూ లేరని చెప్పాలి. అందుకు తగ్గట్టే అక్కడ ఏర్పాట్లు ఉంటాయి. ఇక, గోదావరి జిల్లాల్లో కోడి పందేలు ఏ స్థాయిలో జరుగుతాయో స్పెషల్ గా చెప్పాల్సిన అవసరం లేదు. కోట్ల రూపాయలు పందేల కోసం చేతులు మారుతుంటాయి. కోడి పందేలకు కేరాఫ్ అడ్రస్ గా చెప్పుకునే భీమవరంలో ఈసారి పండుగ జోష్ ఊపందుకుంది. ఇక్కడి కోడి పందేలను చూసేందుకు ఆంధ్రాలో ఉన్నవారే కాదు.. తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి భారీగా జనం తరలిస్తుంటారు. దీంతో భీమవరంతో పాటు చుట్టుపక్కల టౌన్లలో ఉన్న లాడ్జీలు, హొటల్స్ కి భారీ డిమాండ్ ఏర్పడింది.. తమన్‌కు విదేశీ డీజే వార్నింగ్అయితే, భీమవరం, ఏలూరు, తాడేపల్లిగూడెం, తణుకు, కాకినాడ, రాజమండ్రి లాంటి పట్టణాల్లో సుమారు 150 హొటల్స్ లో ఒక్క గది కూడా ఖాళీగా లేదు. రూమ్స్ కి డిమాండ్ ఏ స్థాయిలో ఉందో అంచనా వేయొచ్చు. ఈ డిమాండ్ ను సాకుగా చూపిస్తూ.. హొటళ్లు, లాడ్జీల యజమానులు గదుల అద్దెలను భారీగా పెంచేశాయి. సాధారణ రోజుల్లో రోజుకు రూ.1000 -- రూ.5000 పలికే గది అద్దెను ప్యాకేజీల కింద డివైడ్ చేశారు. మూడు రోజులకే రూ.30 వేలు నుంచి రూ.60 వేలు వరకూ డిమాండ్ చేస్తున్నారు. కొన్ని స్టార్ హొటల్స్ అయితే ఒక్కో గదికి లక్ష రూపాయలు

మిగతా 3లో..



# పోట్రు ముఠా సైబర్ దోపిడీ రూ. 547 కోట్లు

## భారీ క్రైమ్‌ను ఛేదించిన పోలీసులు

**టీ మీడియా, జనవరి11 , పెనుబల్లి ( ఖమ్మం జిల్లా ) :**

సైబర్ నేరాలకు పాల్పడడం ద్వారా ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన పోట్రు మనోజ్ కళ్యాణ్ , ఉడతనేని వికాస్ చౌదరి అండ్ ముఠా దోపిడీ చేసిన నగదు మొత్తం రూ. 547.00 కోట్లుగా పోలీసులు తేల్చారు. ఉడతనేని వికాస్ చౌదరి అధికార పార్టీకి చెందిన ఓ ప్రముఖ నాయకుడి సమీప బంధువు కావడం గమనార్హం. ఈ ముఠా సైబర్ దోపిడీకి సహకరించిన 17 మంది వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పెనుబల్లి పోలీస్ స్టేషన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు.



సీపీ సునీల్ దత్ వెల్లడించిన వివరాల ప్రకారం.. గత నెల 24వ తేదీన సత్తుపల్లి మండలం తుంబూరుకు చెందిన మోదుగ సాయికుమార్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ జరిపారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన పేరుతో వలవిసిరి ఉడతనేని వికాస్ చౌదరి, పోట్రు మనోజ్ కళ్యాణ్, పోట్రు ప్రవీణ్, మేడ భానుప్రకాష్, మేడా సతీష్, మోరంపూడి చెన్నకేశవ అనే వ్యక్తులు సైబర్ నేరాలకు పాల్పడడం ద్వారా రూ. 547.00 కోట్ల భారీ మొత్తాన్ని కొల్లగొట్టారు.కేసు విచారణలో భాగంగా నిందితులైన ఉడతనేని వికాస్ చౌదరి, పోట్రు మనోజ్ కళ్యాణ్ ల కుటుంబ సభ్యుల, అనుచరుల బ్యాంక్ అకౌంట్లను పోలీసులు పరిశీలించగా దిగ్భ్రాంతి కలిగించే అంశాలు వెల్లడయ్యాయి. పోట్రు మనోజ్ కళ్యాణ్ బ్యాంకు ఖాతాలో రూ. 114.18 కోట్లు, అతని భార్య మేడా భానుప్రియకు చెందిన రెండు బ్యాంకు ఖాతాల్లో రూ. 45.62 కోట్లు, మనోజ్ కళ్యాణ్ బామ్మర్ది అయినటువంటి మేడా సతీష్ ఖాతాలో రూ. 135.48 కోట్లు, బొమ్మిడాల నాగలక్ష్మి ఖాతాలో రూ. 81.72 కోట్లు, కరీంనగర్ కు చెందిన తాటికొండ రాజు అనే వ్యక్తికి చెందిన నరసింహా కిరాణం అండ్ డెయిరీ ఖ్జాతాలో రూ. 92.54 కోట్లు, ఉడతనేని వికాస్ చౌదరి ఖాతాలో రూ. 80.41 కోట్ల చొప్పున లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు.సత్తుపల్లి పరిసర గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువకులను ఉద్యోగాల కల్పన పేరుతో పిలిపించుకుని, వారికి ఉద్యోగం ఇచ్చి, వారితో ప్రముఖ బ్యాంకుల్లో ఖాతాను తెరిపించి, ఆయా అకౌంట్లలో క్రెడెన్షియల్స్ ను తీసుకుని నిందితులు కోట్ల రూపాయల సైబర్ క్రైమ్ నేరాల సొత్తును జమ చేయడానికి వినియోగించారు.ఈ సైబర్ నేరాల రాకెట్ లో నిందితులకు సహకరించినందుకుగాను సదాశివపాలెం, సీతారాంపురం, రామానగరం, తుమ్మూరు గ్రామాలకు చెందిన జుంజునూరి శివక్రిష్ణ, వడ్లమూడి నరేంద్ర, మల్లాది శివ, సాధు పవన సందీప్, సాదు సంధ్య, సాధు లేఖలను అరెస్ట్ చేశారు.

# మోడీ తీరు సిగ్గుచేటు

- స్వారభౌమత్వానికి, ఆత్మగౌరవానికి దెబ్బ
- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు

**టీ మీడియా, జనవరి11 ,విజయవాడ:**

భారతదేశ సార్వభౌమత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ట్రంప్ పదేపదే వ్యాఖ్యలు చేస్తున్నా ప్రధాని మోడీ నోరెత్తకపోవడం సిగ్గుచేటని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు అన్నారు. పాకిస్తాన్, భారత్ లాంటి రెండు అణ్వాయుధ దేశాల మధ్య యుద్ధాన్ని ఆపానని ట్రంప్ చెబుతుంటే పాకిస్తాన్‌పై అఖండ విజయం సాధించామని మోడీ చెబుతున్నారని ఈ రెండింటిలో ఏది నిజమో, యుద్ధాన్ని ఎవరు ఆపారో మోడీ తేల్చాలన్నారు. విజయవాడలోని బాలోత్సవ భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరావుతో కలిసి రాఘవులు మాట్లాడారు. ట్రంప్ వ్యాఖ్యలను తిరస్కరిస్తున్నారా ? అంగీకరిస్తున్నారా ? సమాధానం చెప్పాలన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంలో మోడీతీరు సిగ్గుచేటన్నారు. ట్రంప్ యుద్ధం రగల్చడం తప్ప ఆపలేదని, 70 వేలమంది పాలస్తీనియన్లను హత్యాకాండ చేస్తుంటే ఇజ్రాయిల్‌ను ప్రోత్సహించారని అన్నారు. ఇరాన్, యెమెన్ మీద దాడి




చేశారని, వెనిజులా అధ్యక్షుడిని కిడ్నాప్ చేశారని, మెక్సిలో, కొలంబియా దేశాలను బెదిరిస్తున్నారని అన్నారు. గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకుంటానని చెబుతున్నారని, ఆయన శాంతికి ప్రతినిధి కాదని అతనికి నోబెల్ కాదని, 'బిగ్‌బుల్లీప్రైజ్' ఉంటే ఇవ్వాలని అన్నారు. సుంకాల అగ్రిమెంట్‌కు మోడీ ఫోన్ చేయకపోవడం వల్ల కుదరలేదని అమెరికా కామర్స్ సెక్రటరీ లుత్నిక్ చెబితే తాము ఎనిమిదిసార్లు మాట్లాడామని ప్రాధేయపడడం దేశ ఆత్మగౌరవానికి దెబ్బని అన్నారు.

**రాజధానిని వివాదాస్పదం చేయడం అర్థరహితం**

రాజధాని అమరావతి అంశాన్ని వివాదాస్పదం చేయడం అర్ధరహితమని, జగన్ అటువంటి పద్ధతిని వదిలేసి అమరావతిని అంగీకరించి అభివృద్ధికి అవసరమైన సూచనలు ఇవ్వాలని రాఘవులు సూచించారు. 15 ఏళ్లుగా రాజధాని లేదని, ఇప్పుడు జరుగుతున్న పనుల్లో లోపాలు ఉంటే వాటిపై విమర్శలు చేయవచ్చు తప్ప స్థలాన్నే వివాదాస్పదం చేయడం అర్ధరహితమని చెప్పారు. ల్యాండ్ పూలింగును తాము తొలి నుండి వ్యతిరేకిస్తున్నామని, పరిపాలనా కేంద్రం నిర్మించుకునేందుకు అవసరమైన భూమిని తీసుకునేందుకు అభ్యంతరం లేదని అన్నారు. రెండోదశ పూలింగు అవసరం కోసం కాదని, వ్యాపారం కోసం రియల్ ఎస్టేట్ భూమ్ కోసమని అన్నారు. రెండోదశ పూలింగు అర్థం లేనిది అన్యాయమైనదని తెలిపారు.

**అర్థరహిత అంశాలపై చర్చ చేస్తున్నారు**

రాష్ట్రంలో టిడిపి, వైసిపిలు అర్థరహితమైన అంశాలపై చర్చ చేస్తూ అవసరమైన అంశాలను పక్కకు నెట్టేస్తున్నారని విమర్శించారు. రాయలసీమ ప్రాజెక్టులు, వెలిగొండ, హంద్రీనీవా, గాలేరు నగరి అలాగే ఉన్నాయని, ఒరిస్సా వివాదంతో ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు పూర్తికాలేదని తెలిపారు. పోలవరం నత్తనడకన సాగుతోందని ఇటువంటి సమయంలో లేని వాటి మీద వివాదాలు సృష్టించి ఉన్నవాటిని మర్చిపోయేలా చేయడం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అన్యాయం చేయడమేనని అన్నారు.

**నష్టం చేసే చట్టాన్ని సిఎం ఆమోదించడం అన్యాయం**

రాష్ట్రంలో ప్రజల ఉపాధికి తీవ్ర నష్టం కలిగించే విజి జీరాంజీ పథకాన్ని మోడీ మెప్పుకోసం చంద్రబాబునాయుడు ఆమోదించడం అన్యాయమని రాఘవులు విమర్శించారు. బిజెపి చేస్తున్న అన్యాయాన్ని కప్పిపెట్టే విధంగా సిఎం వ్యవహరిస్తున్నట్లు భావించాల్సి వస్తుందని అన్నారు. పైగా సమర్థవంతంగా అమలు చేయాలని, గొప్పచట్టమని చంద్రబాబు మాట్లాడటం ఉపాధి కోరుకునే వారికి అన్యాయం చేయడమేనన్నారు.

**శాంతియుత పరిష్కారాన్ని స్వాగతిస్తున్నాం**

ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ముఖ్యమంత్రులు చెప్పడాన్ని స్వాగతిస్తున్నామని, సంతోషకరమని, దీన్ని సిపిఎం కూడా ఆహ్వానిస్తుందని రాఘవులు చెప్పారు. అది నిజంగా చెప్పారా ప్రతిపక్షాల విమర్శలను తప్పించుకునేందుకు చెప్పారా అనేది వారి కార్యాచరణపై ఆధారపడి ఉంటుందని అన్నారు నీటి వివాదాలను, విభజన సమయంలో ఉన్న అపరిష్కృత సమస్యలను పరిష్కరించేందుకు నిర్దిష్ట కార్యాచరణ పెట్టుకుని నిర్ణీత సమయంలో పూర్తి చేయాలన్నారు.

**విజయ్ బిజెపికి సహాయపడకూడదు**

తమిళనాడులో పార్టీ పెట్టిన విజయ్‌ను బెదిరించేందుకు సెన్సార్ బోర్డు సభ్యుడి సాయంతో బిజెపి ప్రయత్నిస్తోందని అన్నారు. ఇప్పటి వరకూ విజయ్ లౌకికవాదులుగా ఉంటామని, స్వతంత్రంగా పోటీచేస్తామంటున్నారని, అలా ఉంటే మంచిదేనని అన్నారు. రాజకీయ ఒత్తిడిలో బిజెపికి సహాయపడకుండా ఉండాలనేది తమ కోరికని పేర్కొన్నారు.

# మేడారంలో పెరిగిన భక్తుల రద్దీ

- వనదేవతల వద్ద కిక్కిరిసిన భక్తజనం

**టీ మీడియా, జనవరి11 ,ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క-సారలమ్మ ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు వన దేవతలను దర్శించుకుంటున్నారు. ఈరోజు ఆదివారం కావడం, స్కూళ్లు, కాలేజీలకు సంక్రాంతి సెలవులు రావడంతో రాష్ట్రం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. అంతే కాకుండా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్?గఢ్?, మహారాష్ట్ర, ఒడిశా నుంచి కూడా భారీగా తరలివచ్చి జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పించుకుంటున్నారు. అనంతరం ఆలయంలో మొక్కులు చెల్లించుకుంటున్నారు.



**మంత్రుల పర్యటన**

నుంచి వరుస సెలవులు రావడంతో భారీగా తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. రద్దీ కారణంగా సమ్మక్క సారలమ్మ గద్దెల మీదకు భక్తులను పోలీసులు అనుమతించడం లేదు. మేడారంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పర్యటించారు. ఆయనతో పాటు మంత్రులు కొండా సురేఖ, సీతక్క, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్??లు ఈ పర్యటనలో పాల్గొన్నారు. అధికారులతో కలిసి మేడారం జాతర పనులపై సమీక్షా సమావేశం నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడారు.

**తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక**

మహాజాతర తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మహాజాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. మేడారంలో శాశ్వత


మిగతా 3లో..

# ఫ్యూచర్ సిటీ కొత్త వెబ్‌సైట్

## సమస్త సమాచారం అరచేతిలోనే

**టీ మీడియా, జనవరి11 , హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న భారత్ ఫ్యూచర్ సిటీకి సరి కొత్త వెబ్‌సైట్‌ను అధికారులు రూపొందిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు వీలైనంత వేగంగా ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథరిటీ పేరుతో వెబ్‌సైట్ ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఐటీశాఖలోని ఓ విభాగానికి ఈ పనిని అప్పగించారు.



**ప్రాజెక్టుల సమగ్ర వివరాలు**

జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ వెబ్‌సైట్ల తరహాలోనే ఈ ఫ్యూచర్ సిటీ పోర్టల్ ఉండనుంది. ఫ్యూచర్ సిటీకి సంబంధించిన సమస్త సమాచారం ప్రజలు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమల ప్రతినిధులు దీని ద్వారా తెలుసుకునేందుకు సులభమైన పద్ధతిలో వీలుంటుంది. ప్రస్తుతానికి ఫ్యూచర్ సిటీ తెలంగాణ పేరుతో ఒక వెబ్‌సైట్ మాత్రం అందుబాటులో ఉంచారు. ఇందులో రకరకాల ప్రాజెక్టుల సమగ్ర వివరాలున్నాయి.

**32 గ్రామాల పరిధిలో విస్తీర్ణం**

రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేట్, బేగరికంచ గ్రామాల పరిధిలో ఫ్యూచర్? సిటీ నిర్మాణమవుతోంది. ఇటీవల ఇదే ప్రాంతంలో నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్-2047 విజయవంతం

మిగతా 3లో..

# నలుగురు విలేకరులపై 'బెదిరింపు' కేసు




**టీ మీడియా, జనవరి11 ,భద్రాచలం:**
వివిధ తెలుగు న్యూస్ ఛానళ్లకు చెందిన నలుగురు విలేకరులపై భద్రాచలం పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఓ రెస్టారెంట్ యజమానిని బెదిరించారనే అభియోగంపై పోలీసులు ఈ చర్య తీసుకున్నారు. నిందితులుగా భద్రాచలంలో విలేకరులుగా పనిచేస్తున్న తమ్మల రాజేష్ (హెచ్ఎంటీవీ), జశ్వంత్ (99 టీవీ), పోకల శ్రీను (వీ6), ప్రేంసాయి(సాక్షి టీవీ)లను చేరుస్తూ, వారిపై బీఎన్ఎస్ చట్టంలోని 308(2),351(2),తీ/ష 3(5) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.భద్రాచలంలో ఓ రెస్టారెంట్ నిర్వాహకుడైన ముత్యాల రామకృష్ణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులోని సారాంశం ప్రకారం.. గత అక్టోబర్ 24వ తేదీన 'గోదావరి రుచులు' పేరుతో రెస్టారెంట్ ను ప్రారంభించేందుకు నిర్ణయించుకున్న రామకృష్ణ ఆధునికీకరణ పనులు చేపట్టిన క్రమంలో 17వ తేదీన మధ్యాహ్నం 2 గంటల సమయంలో తమ్మల రాజేష్ (హెచ్ఎంటీవీ), జశ్వంత్ (99 టీవీ), పోకల శ్రీను (వీ6), ప్రేంసాయి (సాక్షి టీవీ)లు అతని వద్దకు వెళ్లారు. తాము మీడియా వాళ్లమని, పనులు నిర్వహిస్తున్న రెస్టారెంట్ అక్రమ కట్టడమని రామకృష్ణను బెదిరించి, మానసిక ఒత్తిడికి గురిచేసి రూ. లక్ష మొత్తం ఇవ్వాలని డిమాండ్ చేశారు.తాను అంత మొత్తం ఇచ్చుకోలేనని తెలుపగా, అందుకు స్పందించకుండా ఇబ్బందులకు గురిచేశారు. ఈ క్రమంలోనే ఆయా నలుగురు విలేకరులలో ఒకరైన ప్రేంసాయి స్నేహితుడైన రేగా సందీప్ అనే వ్యక్తికి రామకృష్ణ రూ. 40,000 ఫోన్ పే ద్వారా అదే నెల 18వ తేదీన పంపారు. అయితే అదే నెల 31వ తేదీన వీ6 రిపోర్టర్ పోకల శ్రీను రెస్టారెంట్ కు వెళ్లి రూ. 10,000 ఇవ్వాలని రామకృష్ణను డిమాండ్ చేశాడు. అయితే గతంలో డబ్బు ఇచ్చానని, వాళ్లకు రామకృష్ణ ఫోన్ చేసి ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయా విలేకరులతో జరిగిన ఫోన్ కాల్ సంభాషణను రామకృష్ణ రికార్డ్ చేశారు. ఇదే క్రమంలో తాను డబ్బు ఇవ్వలేనని రామకృష్ణ చెప్పగా, పోకల శ్రీను బెదిరింపులకు దిగాడు.

**ఎఫ్ఐఆర్ సారాంశం**

ఈ నేపథ్యంలోనే తనపైన, తన రెస్టారెంట్ పైన సోషల్ మీడియాలో నెగిటివ్ ప్రచారం చేస్తూ తనను బెదిరిస్తున్నారని, రెస్టారెంట్ కోసం అప్పులు చేసి ఉన్నానని ప్రాధేయపడినా కూడా వినిపించుకోకుండా తనను అనేక రకాలుగా బెదిరింపులకు గురి చేశారని రామకృష్ణ పేర్కొన్నారు. ఇందులో భాగంగానే గత నెల 13వ తేదీన తన రెస్టారెంట్ లో తిన్న ఓ కస్టమర్ కు ఫుడ్ పాయిజన్ అయిందని, ఫుడ్ ఆఫీసర్ కు ఫోన్ చేసి తనిఖీకి పంపించారని, ఈ సందర్భంగా తన రెస్టారెంట్ లోని ఫుడ్ శాంపిళ్లను తీసుకువెళ్లిన అధికారి సర్టిఫికెట్ కూడా ఇచ్చారని రామకృష్ణ తెలిపారు. ఆ తర్వాత ఫుడ్ ఇన్స్పెక్టర్ నుంచి తనకు ఎటువంటి నోటీసులు కూడా రాలేదన్నారు.అయితే ఈనెల 8వ తేదీన ఆయా నలుగురు విలేకరులలో తమ్మళ్ల రాజేష్, జశ్వంత్ అనే ఇద్దరు తనపై సోషల్ మీడియాలో బెదిరిస్తూ ఎస్సీ, ఎస్టీ వేధింపుల చట్టం కింద కేసు పెడతమాని బెదిరిస్తున్నారని, తన కుటుంబ సభ్యులతో విషయంపై చర్చించిన తర్వాత ఓ నిర్ణయానికి వచ్చి పోలీసులను ఆశ్రయించినట్లు రామకృష్ణ తన పిర్యాదులో వివరించారు. తన రెస్టారెంట్ ను చూసి ఓర్వలేక ఆయా నలుగురు విలేకరులు తనపై కక్షగట్టి, తన రెస్టారెంట్ పై చెడు ఆరోపణలు చేస్తూ బెదిరిస్తూ, తనను మానసికంగా ఒత్తిడికి గురిచేస్తున్నారని ఆరోపించారు. అందువల్ల ఆయా విలేకరులపై తగిన చర్యలు తీసుకుని వారి నుంచి తనకు ఎటువంటి బెదిరింపులు లేకుండా రక్షణ కల్పించి న్యాయం చేయాలని రామకృష్ణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో అభ్యర్థించారు. ఫిర్యాదుతోపాటు ఫోన్ పే రశీదును, కాల్ రికార్డ్స్, వాట్సప్ మెసేజ్ హిస్టీరిని కూడా రామకృష్ణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు వెంట జతపరిచారు.

# సచివాలయంలోనే 'సస్పెన్స్ థ్రిల్లర్

- మాజీ మంత్రి హరీష్ రావు

**టీ మీడియా, జనవరి11 , హైదరాబాద్ బ్యూరో :**
తెలంగాణలో సినిమా టికెట్ ధరల పెంపు వ్యవహారం ఇప్పుడు రాజకీయ దుమారాన్ని రేపుతోంది. ఈ అంశంపై స్పందించిన మాజీ మంత్రి హరీష్ రావు, రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రస్తుతం రాష్ట్రంలో థియేటర్ల కంటే సచివాలయంలోనే ఒక పెద్ద 'సస్పెన్స్ త్రిల్లర్ల సినిమా నడుస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజలపై భారం మోపుతూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వెనుక ఉన్న గందరగోళాన్ని ఆయన ఎండగట్టారు.సినిమా టికెట్ల ధరలు పెంచుతూ ఒకవైపు ప్రభుత్వం జీవో జారీ చేస్తుంటే, మరోవైపు సంబంధిత సినిమాటోగ్రఫీ మంత్రి తనకు ఈ విషయం తెలియదని చెప్పడం ఆశ్చర్యకరంగా ఉందని హరీష్ రావు పేర్కొన్నారు. "సాక్షాత్తు ఒక క్యాబినెట్ మంత్రికే తెలియకుండా ఆయన శాఖలో ఇంత పెద్ద నిర్ణయం ఎలా జరిగిపోతుంది?" అని ఆయన ప్రశ్నించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న మంత్రికే సమాచారం లేకపోతే, అసలు ఈ ప్రభుత్వాన్ని నడిపిస్తున్న అదృశ్య శక్తులు ఎవరని ఆయన నిలదీశారు.టికెట్ల పెంపు విషయంలో గతంలో హైకోర్టు ప్రభుత్వానికి మొటికాయలు వేసిన విషయాన్ని హరీష్ రావు గుర్తు చేశారు. కోర్టు ఆదేశాలను పక్కన పెట్టి, ప్రజల జేబులకు చిల్లు పెట్టేలా ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సోచనీయమని మండిపడ్డారు. ప్రభుత్వంలోని వివిధ విభాగాల మధ్య సమన్వయం లోపించిందని, ఎవరికి వారు ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆయన ఆరోపించారు.సామాన్యుడి వినోదంపై కూడా ప్రభుత్వం పన్నుల భారం మోపుతోందని హరీష్ రావు విమర్శించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ అనాలోచిత నిర్ణయం వల్ల సగటు సినిమా ప్రేక్షకుడు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన తీరు మార్చుకుని, పారదర్శకమైన పాలన అందించాలని ఆయన డిమాండ్ చేశారు.



# ఎన్నికల హామీలు

- కుక్కలను హతమార్చిన సర్పంచ్‌లపై కేసులు



**టీ మీడియా, జనవరి11 , హనుమకొండ:**
హనుమకొండ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. జిల్లాలో కుక్కల మరణాలు చర్చనీయాంశంగా మారింది. శాయంపేట మండలంలో సుమారు 100 పైగా కుక్క చంపి పాతి పెట్టిన అంశం పైనా శాయంపేట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. సర్పంచ్ ఎన్నికల హామీల్లో భాగంగా వీధి కుక్కలను హతమార్చి పాతిపెట్టిన సర్పంచ్ ల పై కేసులు నమోదు చేశారు. శాయంపేట, ఆరేపల్లి రెండు గ్రామాల పరిధిలో ఘటన చోటుచేసుకుంది. రెండు గ్రామాల్లో 120కి పైగా వీధి కుక్కల ప్రాణాలు బలి తీసుకున్న గ్రామ పంచాయతీ సిబ్బంది. జనవరి 14న అన్నగారు వస్తున్నారహెూఇప్పటికే 120కు పైగా పాతిపెట్టిన వీధికుక్కల కళేబరాలు వెలికి తీసిన పోలీసులు, వెటర్నరీ సిబ్బంది. వీధి కుక్కలకు పోస్టుమార్టం నిర్వహించి శాంపిల్స్ సేకరించారు. మొత్తం 9 మంది పై కేసులు నమోదు అయ్యాయి. కుక్కకాటు బాదితుల సంఖ్య పెరుగుతుంది.. ఆ వీధి కుక్కలకు స్కిన్ డిసీజ్ ఉండడం వల్ల ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారంటు గ్రామస్తులు చెబుతున్నారు. స్ట్రే యానిమల్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా పిటిషన్ మేరకు కేసులు నమోదు చేశారు పోలీసులు. ఘటనపై దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

# స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్





**టీ మీడియా, జనవరి11 , ఖమ్మం :**
జిల్లాలో మొదటిసారిగా స్విమ్మర్స్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అయి, ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రిజిస్ట్రేషన్ నెంబర్ 2 ఆఫ్ 2026 పేరిట ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఏర్పాటు జరిగింది.ఈ కమిటీ కి నూతన అధ్యక్షుడిగా కోదాటి గిరి,గౌరవ అధ్యక్షులుగా సిరిపురపు బుజ్జి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొనకంచి వీరభద్రం, ప్రధాన కార్యదర్శి గా మందపల్లి లక్ష్మణ్, కోశాధికారి గా క్రిష్ణసాగరపు వాసు,గౌరవ సలహాదారులు గా కనకం జనార్ధన్ రావు, కళ్యాణం కృష్ణయ్య,బోజెడ్ల ప్రభాకర్, ఆర్గానిక్ రాంరెడ్డి,కమర్తపు గోపాలరావు, బోడేపూడి నాగేశ్వరరావు,గాదే లక్ష్మినారాయణ, ఉపాధ్యక్షులు గా కొల్లు మాధవరావు, సీతారాములు, బొజ్జా ప్రసాద్, బొక్కా రాంరెడ్డి,సూదగాని సురేందర్, పోటు శరత్,ఆవుల కృష్ణమోహన్, జాయింట్ సెక్రటరీలుగా ఎడ్లపల్లి రమేష్, తూము శ్రీనివాస్ రావు, షేక్ జానీమియా,ఏపూరి దామోదర్ రావు, బోయిన విశ్వనాథం,మీరా సాహెబ్,ఆర్గానైజింగ్ సెక్రటరీలుగా వెల్లంపల్లి వెంకట్రావు, గొర్రెపాటి మోహన్ రావు, తాళ్లూరి శ్రీను, చల్లగుండ్ల వెంకటేశ్వరరావు,పోశం అప్పారావు, సి.హెచ్.నర్సింహారావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పది మంది మొత్తం నలభై ఐదు మంది సభ్యులతో కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.వేసవికాలంలో పిల్లకు ఉచితంగా మున్నేరు లో ఈత నేర్పడం, నీటి ప్రమాదల నుండి రక్షణ పొందడానికి ఈత పట్ల ఆసక్తి ఉన్న ప్రతీ ఒక్కరికీ సంవత్సరం పొడవునా ఉచితంగా మున్నేరు లో ఈత నేర్పడం తమ అసోసియేషన్ ప్రథమ కర్తవ్యం అని నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన కోదాటి గిరి తెలిపారు.పర్యావరణ పరిరక్షణ బాధ్యతగా తీసుకుంటామని మొక్కలు పెంపకం చేపడతామని, మున్నేరు లో డ్రైనేజీ వాటర్ కలవకుండా,కాలుష్య నివారణ చర్యలను ప్రభుత్వం తీసుకునేలా తమవైపు నుండి తగిన సహకారం అందిస్తామని పేర్కొన్నారు.మున్నేరుకు ఇరువైపులా కరకట్ట నిర్మిస్తున్న సందర్భంగా గురుదక్షిణ ఫౌండేషన్ దగ్గర కరకట్టకు రెండు వైపులా మెట్లు నిర్మించాలని, మహిళా స్విమ్మర్స్ కు ప్రత్యేక గదులు దుస్తులు మార్చుకోవడానికి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసారు.

# క్రికెట్ కిట్టు అందజేత



**టీ మీడియా జనవరి 11 పెబ్బేరు:**
ఆదివారంపెబ్బేరు చౌడేశ్వరి జాతర సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీలో క్రీడాకారులకు క్రికెట్ కిట్టు అందజేసిన కాంగ్రెస్ నాయకుడు కావలి గోవిందు పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రం చౌడేశ్వరి జాతర పురస్కరించుకొని ఆజాద్ హనుమాన్ యూత్ వారి ఆధ్వర్యంలో పెబ్బేర్ ప్రీమియర్ లీగ్-16 మున్సిపల్ గ్రౌండ్ లో క్రికెట్ పోటీలు ప్రారంభమవుతున్న త్వరణంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు షాఖాపూర్ కావలి గోవింద్ తమ సొంత నిధులతో యువకులకు క్రికెట్ కిట్ బ్యాట్లు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చదువుతోపాటు క్రీడలలోను రాణించాలన్నారు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయి ఆరోగ్యాన్నిస్థాయి అన్నారు ఈ సందర్భంగా క్రీడాకారులకు ప్రోత్సాహకాన్ని అందించిన కావలి గోవింద్ కు యువకులు ధన్యవాదాలు తెలిపారు.

# టీ మీడియా క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్సై



**టీ మీడియా, జనవరి 10, మేడ్చల్ :**
గుమ్మడిదల ఎస్సై లక్ష్మాకాంత్ రెడ్డిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం డిజిటల్ మీడియా రంగంలో రాణిస్తున్న టీ మీడియా 2026 సంవత్సరం నూతన క్యాలెండర్ను ఎస్సై చేతుల మీదుగా క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ టీ మీడియా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజలకు ఎప్పటికప్పుడు వార్తలను అందిస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు చేరవేయడంలో అగ్రభాగాన ఉండాలని మరింత ఆదరణ పొందాలని గుమ్మడిదల ఎస్సై ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మసూద్ ఖాన్ , కానిస్టేబుల్ మురళి, శ్రీనివాస్, రాజేష్, టీ మీడియా రిపోర్టర్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కమ్యూనిటీ హాల్

- నిర్మాణానికి మంత్రి శ్రీధర్ బాబు సానుకూలత



**టీ మీడియా , జనవరి 11, ముత్తారం :**
ముత్తారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్యుల చిరకాల కోరికైన వాసవి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మార్గం సుగమమైంది. నేడు రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుని వాసవి ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు.మండల కేంద్రంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని కోరుతూ మంత్రికి వినతి పత్రం అందజేశారు. సంఘం విన్నపంపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు , వెంటనే నిధుల మంజూరు ప్రక్రియను చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ (సిఫార్సు) చేశారు.?ఈ సందర్భంగా ముత్తారం ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఆర్యవైశ్యుల విన్నపాన్ని మన్నించి తక్షణమే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీ దుద్దిల్ల శ్రీను బాబు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం వల్ల మండలంలోని ఆర్యవైశ్య కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని వారు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, అధ్యక్షుడు గడ్డం శ్రీధర్,ఉపాధ్యక్షుడు లింగ ఉమా శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు గౌరిశెట్టి సత్యనారాయణ, కోటగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సఫయ్ కార్మికులకు కుక్కర్లు

- అందజేసిన గుర్రాల శ్రీనివాస్ రెడ్డి



**టీ మీడియా జనవరి 11 ,మధిర :**
పట్టణం లోని మున్సిపాలిటీ కార్మికులకు మకర సంక్రాతి సందర్భంగా రెడ్డి గార్డెన్స్ అధి పతి గుర్రాల శ్రీనివాస్ రెడ్డిలి 150 కుక్కర్లను సొంతం ఖర్చుతో కొనుగోలు చేసి మున్సిపాలిటీ సాఫయ్ కార్మికులకు అందచేశారు, సంక్రాతి పండగ ప్రతి ఇంట ఆనందంగా గడపాలని కోరుకున్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ సంపత్ కుమార్‌లి గారు,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలి, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తాలి , మాజీ కౌన్సిలర్ కోన ధని కుమార్,అంజిరెడ్డి, రంగా శ్రీనివాసరావు, తన్నీరు రామకృష్ణ,, కరివేద సుధాకర్, సిద్ధంశెట్టి సందీప్‌లి మొదలగు వారు పాల్గొన్నారు.

# హెటెరో యూనిట్ మూసివేయాలి

- కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ ర్యాలీ




**టీ మీడియా, జనవరి 11,మేడ్చల్:**
గుమ్మడిదల మండలం దోమడుగులో కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ భారీ ర్యాలీ -ఎన్నికల బహిష్కరణకు పిలుపు"కేవలం నివేదికలు ఇవ్వడం తోనే పీసీబీ బాధ్యత తీరిపోదు. 2013లో కూడా ఇలాంటి ఉత్తర్వులే ఇచ్చారు, కానీ కంపెనీ కాలుష్యం ఆపలేదు. ఇప్పుడు మాకు మాటలు వద్దు. హెటెరో యూనిట్-1 మూసివేత కావాలి" అని దోమడుగు గ్రామ ప్రజలు గర్జించారు. కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ పురవీధుల్లో నిర్వహించిన ర్యాలీలో నిన్నదించారు. ర్యాలీలో నేతలు ఎండగట్టిన ముఖ్యాంశాలు వైఫల్యాల పుట్ట పీసీబీ 2013లో పీసీబీ ఏ రకమైన ఆదేశాలు ఇచ్చిందో, ఇప్పుడు 2026లో కూడా అవే ఆదేశాలు ఇవ్వడం పీసీబీ చేతకానితనానికి నిదర్శనం. కంపెనీ కాలుష్యాన్ని వెదజల్లడం ఆపలేదు సరే కదా, అధికారులు రిపోర్టుల పేరుతో కంపెనీకి కాలయాపన చేసే అవకాశం ఇస్తున్నారని, 2013 లో నల్లకుంట చెరువు కాలుష్య నీటిని, మట్టిని ఎత్తి పోయాలని ఆర్డర్స్ ఇచ్చారు. ఇపుడు అదికూడా పి సి బి ఉత్తర్వుల్లో పేర్కొన లేదు. పాడైన చెరువు నీటిని, మట్టిని ఎవరు ఎత్తిపోయాలి, 12 ఏళ్లుగా విష వాయువులను వదిలి ప్రజల ఆరోగ్యాలను పాడు చేస్తే ఎవరు బాగు చేయాలి, పశువుల మరణానికి మూల్యం ఎవరు చెల్లించాలి, వీటన్నింటిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించాలని టీపీజేఏసీ జిల్లా అధ్యక్షులు వై. అశోక్ కుమార్ మండిపడ్డారు.ఆరోగ్య విధ్వంసంపై మౌనమెందుకు? దోమడుగులో గాలి, నీరు విషతుల్యం కావడం వల్ల మహిళలకు గర్భవిచ్ఛిన్నం కావడం, క్యాన్సర్ వ్యాధులు పెరగడం, చిన్న పిల్లలు రకరకాల అకాల వ్యాధుల బారిన పడటం అత్యంత దారుణమని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. పశువులు చనిపోతున్నా, వ్యవసాయం పూర్తిగా నాశనమైనా ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.మా హక్కు - మా పోరాటం "జీవించే హక్కులో భాగంగా మంచి గాలి, స్వచ్ఛమైన నీరు పొందడం మా ప్రాథమిక హక్కు, మా హక్కును కాలరాస్తున్న హెటెరో డ్రగ్స్ యూనిట్-1ను వెంటనే మూసివేయాలి" అని ప్రజలు నినదించారు.మున్సిపల్ ఎన్నికల బహిష్కరణ కాలుష్య సమస్య పరిష్కారం కాకపోతే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పాల్గొనబోమని, ఎన్నికలను పూర్తిస్థాయిలో బహిష్కరిస్తామని కమిటీ హెచ్చరించింది. "సమస్య తీర్చని ప్రజాప్రతినిధులు మా ఊరికి ఓట్ల కోసం రావొద్దు"అని గ్రామస్తులు స్పష్టం చేశారు.

టి పి జె ఏ సి, క్లయిమేట్ ఫ్రంట్ బాధ్యులు పాల్గొని ప్రత్యక్షంగా పాల్గొని వారి సంపూర్ణమద్దతును ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో టీపీ జెఏసీ జిల్లా అధ్యక్షులు వై. అశోక్ కుమార్, రాష్ట్ర కో-కన్వీనర్ కన్నెగంటి రవి, జిల్లా కన్వీనర్ శ్రీధర్ మహేంద్ర, చంద్రారెడ్డి, క్లయిమేట్ ఫ్రంట్ బాధ్యులు రుచిత్,అభిలాష్, దోమడుగు కాలుష్య వ్యతిరేక కమిటీ కన్వీనర్లు బాల్ రెడ్డి, మంగయ్య, శారదమ్మతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, ఉద్యమకారులు పాల్గొన్నారు. హెటెరో యూనిట్-1ను వెంటనే మూసివేసి ప్రజల ఆరోగ్యానికి, భూములకు న్యాయం చేయని పక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని కమిటీ ప్రకటించింది.కమిటీ సభ్యులు జైపాల్ రెడ్డి కృష్ణ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి బాల కృష్ణ గౌడ్ రాజు రమేష్ శ్రీధర్ సత్తిరెడ్డి చందు సత్నారాయణ స్వేచ్ఛ రెడ్డి జయమ్మ అఖిల రెడ్డి శ్రీ లక్ష్మి దీపా ఆనంద్ రెడ్డి మహిపాల్ రెడ్డి కృష్ణ శంకరయ్య గోశీది వెంకటేశ్ యాది రెడ్డి యాదగిరి కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- గురువులకు ఘన సన్మానం




**టీ మీడియా , జనవరి 11, తిరుమలాయపాలెం :**
తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిండిప్రోలు వివిధ గ్రామాలకు చెందిన ఎస్ ఎస్ సి 1981.. 82 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 44 వసంతాల సమ్మేళనం సందర్భంగా గురువులకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆదివారం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.ఈ సందర్భంగా తమ జీవితాలకు దిశానిర్దేశం చేసిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దటంలో గురువుల పాత్ర అనిర్వేచనీయమని ఈ సందర్భంగా పలువురు వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు జి శంకరయ్య ఏ బాపూజీ రావు ఆర్ రామాంజనేయ స్వామి హైమావతి ఎస్ బి జమాల్ సాబ్ ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు నామవరపు బాబు, ఉపాధ్యాయులు ను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు ఉన్నం శ్రీనివాసరావు రావూరి భరద్వాజ ఇంజమ్ యాకుబ్రావ్ డి శ్రీనివాస్ చామకూరి వెంకన్న గుర్రం అమ్మయ్య వడ్లమూడి వెంకన్న బి జనార్ధన్ జి అరుణ డి సుజాత ఇందిరా తదితరులు ఆనాటి మొదటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గురువుల సేవలను కొనియాడారు. గురువులు మాట్లాడుతూ విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి గర్వకారణం అని తెలిపారు ఇలాంటి పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు తరతరాల మధ్య అనుబంధాన్ని మరింత బలపరుస్తాయని అభిప్రాయం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో పూర్వ విద్యార్థులు అందరం ఒక కమిటీగా ఏర్పడి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు.




# పోటాపోటీగా కొనసాగిన పోటీలు

- ఇతర రాష్ట్రాల నుంచి ప్రత్యేక జట్లు

**టీ మీడియా, జనవరి 11,మేడ్చల్:**
గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని యువతను మంచి మార్గంలో నడిపించడమే లక్ష్యంగా సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టు ఆల్ కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీలు రెండవ రోజు ఉత్కంఠభరితంగా కొనసాగాయి. ఓటమిని ఒప్పుకోకుండా ప్రత్యర్థి జట్లు చివరి నిమిషం వరకు పోరాడటం ప్రేక్షకుల్లో ఉత్సాహాన్ని పెంచింది. ఈ పోటీల్లో భాగంగా ఇతర రాష్ట్రాల జట్లు కూడా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాయి.రెండవ రోజు రాష్ట్ర కబడ్డీ రెఫరీస్ బోర్డు అసోసియేషన్ సభ్యులు హాజరై ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి నీ ఘనంగా సన్మానించారు. పలువురు ప్రముఖులు హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ క్రీడా పోటీలను ప్రశంసించారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో పోటీల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులకు భోజనంతో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పించారు.ఈ పోటీలకు పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు హాజరై క్రీడాకారులను ఉత్సాహపరుస్తున్నారు. దీంతో గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో రెండు రోజుల ముందే పండగ వాతావరణం నెలకొంది.

# సీనియర్ సీపీఐ(ఎం) సభ్యులు రేమల్లె బిక్షం మృతి

- నికార్సైన మార్క్సిస్టు రేమల్లె బిక్షం- పీ. సోమయ్య




**టీ మీడియా,జనవరి 11,సింగరేణి(కారేపల్లి):**
సీనియర్ సీపీఐ(ఎం) సభ్యులు తవిసిబోడు కు చెందిన రేమల్లె బిక్షం(90) ఆదివారం మృతి చెందారు. వృద్ధాప్య అనారోగ్యం తో బాధపడుతూ బిక్షం మృతి చెందాడు. మృతదేహాన్ని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే. నరేంద్ర లు సందర్శించి పార్టీ పతాకాన్ని కప్పి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితాంతం కమ్యూనిస్టుగా, కూలి, భూమి కోసం వర్గ పోరాటాలు నిర్వహించిన నికార్సైన మార్క్సిస్టు రేమల్లె బిక్షం అని కొనియాడారు. రేలకాయలపల్లి ప్రాంతంలో పేదలకు పోడుభూమి, నివాసాలకు ఇళ్ల స్థలాలు కోసం పోరాటాలకు నేతృత్వం వహించారన్నారు. ఆమరజీవులు ఏలూరు లక్ష్మీనారాయణ, కేవెల్ నరసింహారావు, శీలం రాజయ్య సమకాలికులు గా ప్రజా సమస్యల మీద అనేక పోరాటాలు నిర్వహించిన ఘనత రేమల్లె బిక్షం కు దక్కిందన్నారు. మండలంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడుగా గుర్తింపు పొందిన రేమండ్ల బిక్షం మృతి పార్టీకి కి తీరని లోటన్నారు. కమ్యూనిస్టుగా ఆయన ఒక్కడే కాకుండా ఆయన కుటుంబం, బంధుమిత్రులు మొత్తాన్ని సీపీఐ(ఎం) లో నిలపడంలో రేమల్లె బిక్షం పాత్ర శ్లాఘనీయన్నారు. నేటి పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటమే రేమల్ల బిక్షం గారికి ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ సంతాప సభలో నాయకులు మన్నెం బ్రహ్మయ్య, మద్దెల నాగయ్య, పార్టీ మండల కమిటీ సభ్యులు రేగళ్ల మంగయ్య, యనమనగండ్ల రవిబాబు, రేమల్ల వీరస్వామి, రేమల్లె జయపాల్, రేమల్లె బాబు, సునావత్ వెంకన్న, దొంతసర్ప లాలయ్య, చింతాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**నిజాయితీకి కట్టుబడిన రేమల్ల బిక్షం - పీ.సోమయ్య**
ప్రజా సమస్యలపై పోరాటాలతో పాటు నిజాయితీ కట్టుబడి రేమల్ల బిక్షం పని చేశారని సిపిఎం రాష్ట్ర నాయకులు పి.సోమయ్య అన్నారు. రేపల్లె బిక్షం మృతి వార్త తెలుసుకున్నా ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. పార్టీలో సీనియర్ కామ్రేడ్ అయినా రేమల్ల బిక్షం తనకు సన్నిహితుడన్నారు. కామేపల్లి మండలం ఊట్కూరులో పుట్టి పెరిగిన ఆయన అక్కడ పార్టీ నిర్మాణంలో ముఖ్య భూమిక పోషించి కారేపల్లి మండలం చీమలపాడు వచ్చి పార్టీ సభ్యుడు గానే కొనసాగారన్నారు. నిజాయితీ కలిగిన పార్టీ సభ్యులు బిక్షం మృతి చాలా బాధాకరమన్నారు.

# రౌడీషీటర్లకు వినూత్న రీతి కౌన్సెలింగ్

- చెప్పుల్లేకుండా నడిరోడ్డుపై నడక




**టీ మీడియా, జనవరి11 ,గుంటూరు :**
ఎన్ని కేసులు నమోదు చేసినా, ఎన్నిసార్లు అరెస్టు చేసినా, ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ ఏ మాత్రం తమ తీరును మార్చుకోకుండా పదే పదే నేరాలకు పాల్పడుతున్న కరడుగట్టిన రౌడీషీటర్లకు వినూత్న రీతిలో పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. అంతేకాకుండా గుంటూరులో ఉన్న రౌడీషీటర్లను కాళ్లకు చెప్పుల్లేకుండా నడిరోడ్డుపై నడిపించి ప్రత్యేక రీతిలో కౌన్సెలింగ్ ఇచ్చారు. అంతేకాకుండా రౌడీషీటర్లపై రాష్ట్ర ప్రభుత్వం పీడీ చట్టం కూడా (ఆంధ్రప్రదేశ్ ప్రివెన్షన్ ఆఫ్ డేంజరస్ యాక్టివిటీస్ చట్టం-1986 (ప్రమాదకర కార్యకలాపాల నియంత్రణ చట్టం) ప్రయోగిస్తోంది. ఒకవేళ ఎవరిపైనైనా ఈ చట్టాన్ని ప్రయోగిస్తే వారు గరిష్ఠంగా ఏడాదిపాటు జైల్లో తప్పనిసరిగా ఉండి తీరాల్సిందే. దీనికి తోడు బెయిల్‌కు కూడా అవకాశం ఉండదు.ఏదైనా కేసులో అరెస్టు చేసినా కొన్ని రోజులకే బెయిల్‌పై బయటకు వచ్చేసి పేట్రేగిపోతున్న రౌడీలను ఏడాదిపాటు ముందుగానే నిర్బంధించేందుకు ఈ చట్టాన్ని వాడుతోంది. గతంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణను గాలికి వదిలేయటం, రాజకీయ అండదండలతో రాష్ట్రంలో రౌడీషీటర్లు కోకొల్లలుగా పెరిగిపోయారు. వారి నేరసామ్రాజ్యాలను విస్తరించుకుని ఇప్పటికీ అనేక నేరాలకు పాల్పడుతూనే ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నుంచి ఇప్పటి వరకూ సుమారు 220 మంది రౌడీషీటర్లపై పీడీ చట్టాన్ని ప్రయోగించారు.

**వినూత్న రీతిలో కౌన్సెలింగ్**
తరచూ నేరాలకు పాల్పడుతుండడం, రౌడీయిజం చేస్తున్న సుమారు వందమంది రౌడీషీటర్లను పోలీసు డార్మెటరీ ప్రాంతానికి తరలించారు. అక్కడ ప్రత్యేక శిక్షణ పొందిన పోలీసు సిబ్బంది వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం ఆ రౌడీషీటర్లను పోలీసు వాహనంలో ఎక్కించి, నగరంలోని ఎన్టీఆర్ స్టేడియం కూడలి వద్దకు తీసుకొచ్చారు. అక్కడి నుంచి కాళ్లకు చెప్పుల్లేకుండా నడిరోడ్డుపై కిలోమీటరు మేర వారందరినీ నడిపించారు. అనంతరం వారిని సంబంధిత పోలీస్‌స్టేషన్లకు తరలించారు. అక్కడ వారిచేత సంతకాలు తీసుకుని మంచిమార్గంలో నడవాలని సూచించి పంపించారు. రౌడీషీటర్లు వాళ్ల పద్ధతి మార్చుకోకపోతే పీడీ చట్టం అమలు చేస్తామని ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు.

**ఈ జిల్లాల్లో అత్యధికం**
రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 26,518 మంది రౌడీలు ఉండగా ఈ ఏడాది దాదాపు 153 మందిపై పీడీ చట్టాన్ని ప్రయోగించారు. అత్యధికంగా బాపట్ల జిల్లాలో 36 మందిపై, ఎన్టీఆర్ జిల్లాలో 23, గుంటూరులో 20, విశాఖపట్నంలో 14, ప్రకాశంలో 12, నెల్లూరు, పల్నాడులో చెరో 10 మంది రౌడీషీటర్లపై పీడీ చట్టం ప్రయోగించారు. 11,728 మందిని బౌండోవర్ చేశారు. కర్నూలు, కృష్ణా, నంద్యాల, అన్నమయ్య, చిత్తూరు, కాకినాడ, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో ఒక్కరిపైనా ఈ చట్టం ప్రయోగించలేదు.

## గేటు కారేపల్లిలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

- ముగ్గుల పోటీలు, భోగి మంటలతో సందడి





**టీ మీడియా ,జనవరి 11,సింగరేణి(కారేపల్లి):**
కారేపల్లి మండల గేట్ కారేపల్లిలో ఆదివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలు గ్రామపంచాయతీ కార్యదర్శి కె. అనూష, సర్పంచ్ పూసం ఎల్లయ్య,పాలక మండలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల ముఖ్య అతిథిగా హాజరైనారు. గ్రామంలో భోగి మంటలు వేసి చెడు పోయి పాలకమండలి ఆధ్వర్యంలో శుభాలు జరగాలని వారు ఆకాంక్షించారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించారు, ఈ ముగ్గుల పోటీలలో మహిళా, యువతులు ఉత్సవంతంగా పాల్గొన్నారు. ఈ ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఎంతో టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న ఈ రోజుల్లో మన సాంప్రదాయాన్ని సంస్కృతులను కాపాడేవి పండగలన్నారు. ఈ కొత్త పాలక వర్గం గేట్ కారేపల్లి గ్రామాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచాలని వారు ఆకాంక్షించారు. అనంతరం సొసైటీ మాజీ అధ్యక్షులు దుగ్గినేని శ్రీనివాసరావును సన్మానించారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందుల శ్రీనివాస్, వార్డు సభ్యులు,గేటు కారేపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాయిని తిరుపతయ్య, చెరుకూరి వెంకటేశ్వర్లు, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ

**టీ మీడియా,జనవరి 11,సింగరేణి(కారేపల్లి):**
సింగరేణి మండల కాంగ్రెస్ నాయకుడు ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు ధారావత్ వినోద్ నాయక్ రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ క్యాలెండర్‌లో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, నాయకుల చిత్రాలు, ప్రజా సంక్షేమ లక్ష్యాలు ప్రతిబింబించేలా రూపకల్పన చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, కార్యకర్తల సమష్టి కృషితో పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల ఎస్సై,వైరా ఎస్సై పుష్పాల రామారావు, ,మండల, గ్రామస్థాయి నాయకులు, యువకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివేకానంద జయంతి ముగ్గుల పోటీలు



**టీ మీడియా ,జనవరి 11,ఆత్మకూరు :**
వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం కేంద్రంలో స్వామి వివేకానంద 164 వ జయంతి సందర్భంగా ముగ్గుల పోటీలు వైభవంగా జరిగింది. దాదాపు 40 మహిళలు కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి విజేత శ్రీమతిమాధవి, రెండో బహుమతి ఎం లాస్య,మూడవ బహుమతి శ్రీమతి రేణుక లు బహుమతులు గెలుచుకున్నారు. ఈ ముగ్గుల పోటీ న్యాయ నిర్ణయతలు గా వచ్చిన అతిథులు శ్రీమతి అనురాధ . శ్రీమతి సరస్వతి . శ్రీమతి కల్పన . శ్రీమతి నాగ ప్రియ,డీకే పారిజాతమ్మ స్వామి వివేకానంద సేవ సమితి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ జరిగింది. బహుమతులు దాత డీకే విశ్వ ప్రకాష్ డీకే కృష్ణ జ్యువెలర్స్ ఆత్మకూరు వారు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారికి బహుమతులు అందించారు.

## ప్రదర్శన క్షేత్రంకు రైతులు

- శ్రీ గంగా సీడ్స్ డిస్ట్రిబ్యూటర్ మహేష్




**టీ మీడియా ,జనవరి 11, తిరుమలాయపాలెం :**
రైతు ప్రదర్శన క్షేత్రంనాంగు సీడ్స్ వారి మహి7422 అనే మిరప విత్తనాన్ని సాగు చేసినటువంటి రైతు ఆడెపు ఉపేందర్ గ్రామము శెట్టి గూడెం ఆత్మకూరు మండలం సూర్యపేట జిల్లా ఈ యొక్క డిస్ట్రిబ్యూటర్ శ్రీ గంగా సీడ్స్ మరిపెడ బంగ్లా యజమానీ మహేష్ గణేష్ కంపెనీ జనరల్ మేనేజర్ వెంకట్ రీజనల్ మేనేజర్ రామకృష్ణ సురేషు నరేష్ ఈ యొక్క విత్తనం నల్లి వైరస్ తెగులను తట్టుకోగల సామర్థ్యం ఉన్నదని దిగుబడి 35 క్వింటాలకి పైబడి వస్తుందని తెలియడంతో తిరుమలాయపాలెం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అనేక మంది రైతులు అక్కడికి వెళ్లి మిర్చి పంటను పరిశీలించి సాగు దిగుబడి ఎక్కువ వస్తుందని రైతులు పేర్కొన్నారు.

# ఫ్యూచర్ సిటీ కొత్త వెబ్‌సైట్

(మొదటిపేజీ తరువాయి...)
కావడంతో నిరంతర అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకోనున్నాయి. ఐటీ, ఫార్మా సంస్థలతో పాటు గేమింగ్ జోన్లు, వినోద కేంద్రాలు కూడా ఇక్కడ ఏర్పాటు చేయనున్నారు.

**ఆన్?లైన్? ద్వారానే అనుమతులు**
తొలిదశలో 32 గ్రామాల పరిధిలో 432 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో ఫ్యూచర్ సిటీ నిర్మించాలని ప్రతిపాదించగా, భవిష్యత్ విస్తరణకు అనువుగా 56 గ్రామాలు, 765 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో నిర్మాణం కానుంది. ఇందులో ఇళ్లు, బహుళ అంతస్తుల భవనాలు, పరిశ్రమలు, ప్రైవేటు విద్యా సంస్థలు ఏర్పాటుకు అనుమతులు ఇచ్చేందుకు ఆన్‌లైన్ ద్వారా అప్లికేషన్లను స్వీకరించనున్నారు.

**20 మంది సర్వేయర్లు**
ఫ్యూచర్‌సిటీ పరిసర ప్రాంతాల్లో ప్రైవేటు భూములు, పట్టాలు, ప్రభుత్వ భూముల సరిహద్దులను నిర్ణయించేందుకు ప్రత్యేకంగా ఇరవై మంది సర్వేయర్లను ప్రభుత్వం నియమించింది. మీర్‌ఖాన్‌పేటలో ఫ్యూచర్‌సిటీ శాశ్వత భవన కార్యాలయాన్ని ఫిబ్రవరి నెలాఖరులోపు ప్రారంభించేందుకు అధికార వర్గాలు సన్నాహాలు చేస్తున్నారు. ఫ్యూచర్‌సిటీకి సంబంధించి కీలక అంశాలను ప్రశ్నలు, సమాధానాల రూపంలో ఫ్యూచర్‌సిటీ తెలంగాణ పోర్టల్‌లో అందులో ఉంచారు. ఇందులో ఇళ్ల నిర్మాణాలు, ప్లాట్ల క్రయవిక్రయాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఉన్నాయి. ప్రాజెక్టుపై ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేసేందుకు వెబ్‌సైట్‌లో ప్రశ్నలు-సమాధానాలు (ఖీూూం) డిపార్ట్?మెంట్?ను కూడా ఏర్పాటు చేశారు.

**డిస్ట్రిక్ట్ కూలింగ్? విధానం**
భారత్? ఫ్యూచర్? సిటీలో డిస్ట్రిక్ట్? కూలింగ్? విధానం (డీసీఎస్?) అమలులోకి తేనున్నారు. ఏసీ లేకుండానే చల్లబర్చే డీసీఎస్?ను కొత్తగా నిర్మించే నగరాలు, టౌన్?షిప్పులు, మాల్స్?లో ఇప్పుడు ఎక్కువగా వాడుతున్నారు. తెలంగాణలో మొదటగా ఫ్యూచర్?సిటీలో అమలుకు సర్కారు వివిధ ప్రణాళికలు సైతం సిద్ధం చేసింది. ఇటీవల తెలంగాణ విజన్? 2047 డాక్యుమెంట్?లో దీని గురించి ప్రకటన సైతం చేశారు.ఈ ఫ్యూచర్? సిటీలో సెంట్రల్? బిజినెస్? డిస్ట్రిక్ట్?(సీబీడీ) అత్యంత కీలకం కానుంది. సీబీడీని క్రమంగా పలు జోన్లుగా అభివృద్ధి చేస్తారు. ఇందులో 300 ఎకరాల్లో ఏఐ సిటీ, 200 ఎకరాల్లో హెల్త్? సిటీ, 500 ఎకరాలను ఎడ్యుకేషన్? హబ్?గా మారుస్తారు. 3 వేల ఎకరాల్లో లైఫ్? సైన్సెస్? హబ్?ను డెవలప్? చేయనున్నారు. ఇక్కడ డిస్ట్రిక్ట్? కూలింగ్? విధానాన్నే అమలు చేయనున్నారు. గుజరాత్?లోని గిఫ్ట్ ?సిటీలో డిస్ట్రిక్ట్? కూలింగ్ విధానాన్నే వాడుతున్నారు. అలానే రాష్ట్రంలోని పోచారంలో ఇన్ఫోసిస్?, ఐటీ కారిడార్?లోని ఒక గేటెట్? కమ్యూనిటీలో ఈ తరహాలోనే కూలింగ్? సిస్టమ్? ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పుడు అధునాతమైన డీసీఎస్?ను సిటీకి ప్రభుత్వం పరిచయం చేయనుంది.



# టెట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహణ

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**టీ మీడియా, జనవరి11 ,భద్రాద్రి కొత్తగూడెం :**
జిల్లాలో టెట్ పరీక్షలు ఆదివారం అబ్దుల్ కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్‌లో ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెషన్--× లో మొత్తం 100 మందికి పరీక్ష కేటాయించగా, 89 మంది హాజరై, 11 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. అలాగే సెషన్--×× లో కూడా మొత్తం 100 మందికి పరీక్ష కేటాయించగా, 88 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరై, 12 మంది గైర్హాజరైనట్లు వెల్లడించారు.పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణకు నియమించిన అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించడంతో పరీక్షలు ప్రశాంతంగా పూర్తయ్యాయని తెలిపారు.జిల్లా యంత్రాంగం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, పర్యవేక్షణ చర్యలు తీసుకోవడం వల్ల టెట్ పరీక్షలు విజయవంతంగా నిర్వహించగలిగామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# సొరంగం తవ్వకాలకు ఆధునిక పరిజ్ఞానం

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష



**టీ మీడియా, జనవరి11 , హైదరాబాద్ బ్యూరో :**
ఎస్ఎల్‌బీసీ పనుల పురోగతిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ఇంజనీర్ ఇన్ చీఫ్ అంజద్ హుస్సేన్, ఇంజనీర్లతో మంత్రి సమావేశమై పనుల పురోగతిపై చర్చించారు. యుద్ధ ప్రాతిపదికన పునఃప్రారంభ పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. సొరంగం తవ్వడానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించనున్నట్లు తెలిపారు.

**ఫ్లోరోసిస్ లేకుండా చేస్తాం**
తొలగించిన టీబీఎం స్థానంలో అత్యాధునిక పద్ధతిలో టన్నెల్ తవ్వకాలు జరపనున్నారని, మిగిలిన సొరంగ మార్గం 9.8 కిలోమీటర్ల పరిస్థితులపై సమాచారం అందించే ఎలక్ట్రో మాగ్నటిక్ సర్వే పూర్తయినట్టు అధికారులు ఉత్తమ్ కుమార్ రెడ్డికి తెలిపారు. భూగర్భ పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేసే విధంగా సపోర్ట్ సిస్టం కూడా ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. ప్రపంచంలోనే అతి పొడవైన సొరంగ మార్గం ఎస్ఎల్‌బీసీని పూర్తి చేయడాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని మంత్రి వివరించారు. సొరంగ మార్గం పనుల్లో క్షేత్ర స్థాయిలో పని చేసే సిబ్బందికి 25 % అదనపు జీతాలు ఉంటాయని అన్నారు. భారత రాష్ట్ర సమితి పది సంవత్సరాల పాలన వల్లే ఎస్ఎల్‌బీసీ పనుల్లో ఆలస్యం జరిగిందని ఆరోపించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ నిర్మాణ పనులపై ప్రతి సోమవారం సమీక్ష చేస్తామని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేసి నల్గొండను సస్యశ్యామలం చేయడమే కాకుండా, ఫ్లోరోసిస్‌ను శాశ్వతంగా లేకుండా చేస్తామని మంత్రి ప్రకటించారు.

## సంక్రాంతి సందడి

(మొదటిపేజీ తరువాయి...)
వసూలు చేస్తున్నాయి. గోదావరి జిల్లాల్లో సంక్రాంతి పండుగను జరుపుకునేందుకు వచ్చిన టూరిస్టులు తప్పక యజమానులు అడిగిన అద్దెను చెల్లిస్తున్నారు. రాజకీయ నాయకులు కూడా గెస్ట్ హౌస్ లను ముందే రిజర్వ్ చేయడంతో పర్యాటకులకు వసతి కష్టాలు స్టార్ట్ అయ్యాయి. కల్యాణ మండపాలు, హోమ్ స్టేలు సైతం రెంట్ కి తీసుకుంటున్నారు.ఇక, కోడి పందేల విషయానికి వస్తే.. ఈసారి బరుల దగ్గర పందేల జోరు మరింత పెరిగింది. నిర్వాహకులు ఇప్పటికే పందెం రాయుళ్లతో ఒప్పందాలు చేసుకున్నారు. ఇప్పటి వరకూ ఉన్న సమాచారం ప్రకారం ఈసారి తాడేపల్లిగూడెంలో రూ.2.5 కోట్లతో భారీ పందెం కొనసాగుతుండగా.. సీసలి, నారాయణపురం, చిన అమిరం లాంటి ప్రాంతాల్లో రూ.కోటి పందేలు వేసేందుకు సిండికేట్లు రెడీ అవుతున్నాయి. గతేడాది కోడి పందేల్లో గెలిచిన పందెం రాయుళ్లను బరులకు రప్పించేందుకు పోటీ పడుతున్నారు. గోదావరి జిల్లాల్లో కోడి పందేలు చూడటానికి సినీ ఇండస్ట్రీ సెలబ్రిటీలు కూడా వస్తుంటారు.



## కాంగ్రెస్లో ఉపసర్పంచ్, వార్డు మెంబర్ల చేరిక

**టీ మీడియా ,జనవరి 11, దేవరకద్ర:**
మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన తాటికొండ గ్రామ ఉపసర్పంచ్ మరియు 10 మంది వార్డ్ మెంబర్స్. భూత్పూర్ మండలం తాటికొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఉపసర్పంచ్ రాములు గారు మరియు 10 మంది బిఆర్ఎస్ వార్డ్ మెంబర్స్, వివిధ కుల సంఘాల నాయకులు, వివిధ యువజన సంఘాల నాయకులు, ఆటో యూనియన్, మేస్త్రీ సంఘం నాయకులు, పలువురు బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున నేడు స్థానిక సర్పంచ్ శ్రీమతి, కల్పన శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జియంఆర్ , కాంగ్రెస్ నాయకులు మన్నె జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి.

## మేడారంలో పెరిగిన భక్తుల రద్దీ

(మొదటిపేజీ తరువాయి...)
నిర్మాణాలు జరుగుతున్నాయని, రూ.251 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. మరో 2 రోజుల్లో పనులన్నీ పూర్తవుతాయని వెల్లడించారు.

**వనదేవతలను దర్శించుకున్న భట్టి**
డిప్యూటీ సీఎం బృందం ఆర్టీసీ బస్టాండ్, జంపన్న వాగు వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. పనులు మరింత వేగవంతం చేయాలని దిశా నిర్దేశం చేశారు. మేడారం మహా జాతర తెలంగాణ గుండెచప్పుడుగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభివర్ణించారు. రూ. 251 కోట్లతో కనివిని ఎరుగని రితీలో అభివృద్ధి పనులు చేస్తున్నామని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాశ్వత నిర్మాణాలు చేపట్టామని తెలిపారు. సమీక్షా సమావేశం అనంతరం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో పాటు మంత్రులు వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.మేడారం జాతర ఈ నెల జనవరి 28 నుంచి 31 వరకు అంగరంగ వైభవంగా జరగనుంది. దీనికి తెలంగాణతో పాటు చుట్టుపక్కల ఉండే రాష్ట్రాల నుంచి కోటి మందికి పైగా భక్తులు తరలి వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఒక రోజు రాత్రి మేడారంలోనే బస చేయనున్నట్లు అధికార వర్గాలు వెల్లండించాయి. మంత్రుల సీతక్క, కొండా సురేఖలు ఇటీవల మాజీ సీఎం కేసీఆర్?ను జాతరకు రావాలని ఎర్రవల్లి ఫాంహౌస్?కు వెళ్లి ఆహ్వానించిన విషయం విధితమే.